


# తెలుగు సంస్కృతి - సంప్రదాయాలు

## తెలుగు జాతి మనది నిండుగ వెలుగు జాతి మనది

ప్రతీ మానవునికి సంస్కృతి, సంప్రదాయాలు వారికి జన్మనిచ్చిన తల్లి ,తన కుటుంబం ,పుట్టి పెరిగిన ప్రాంతం మరియు ఎదిగిన వాతావరణంతో అలవడుతుంది .ఎందుకంటే ప్రతిఒక్కరికి మొదటి గురువు, దైవం తల్లి.  ఆ తల్లి పెరుగుదలలో అలవర్చుకున్న సంస్కృతి ,సంప్రదాయాలను కాపాడుకోవడం తప్పనిసరి .ఈ ఆధునిక జీవనక్రమంలో మానవుడు ఉద్యోగరీత్య ఇతర  సంస్కృతీ సంప్రదాయాలలో జీవించడం తప్పనిసరియైన క్రమంలో, తన పుట్టుకతో అలవరచు కున్న సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం అవసరమైన ఈ తరుణంలో ప్రాంతీయ సంఘాల   ప్రాముఖ్యత పెరిగింది. జగమెరిగిన ఈ సత్యాన్ని రుజువుచేయడానికి 1970  లొ ఈ జంటనగరాల్లొ నివసించే కొందరి కృషి పలితంగానే ఈ తెలుగు సంఘం MITA అనే పేరుతో రూపుదాల్చుకున్న విషయం అందరికీ విదితమే. క్రమేపి పరిస్థితులకనుగుణంగా 1999 లో మిన్నసోట తెలుగు సంఘం  (**TELUGU ASSOCIATION OF MINNESOTA**) గా మారడం జరిగింది.

మాతృదేవో భవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అతిథిదేవోభవ అన్నట్లు  ప్రతివారికి మొదటి గురువు మరియు దైవం తల్లి. ఆ తల్లి నేర్పే ప్రతీ మాట , ఆట అందరి  భవితవ్యానికి  మార్గదర్శకం. అందుకే తల్లి నేర్పే ప్రతి మాట జీవితాంతం చిరస్థాయిగా గుర్తించుకోవాలి అదే వారి సంస్కారానికి  పునాది. ఆ సంస్కారమే సంస్కృతిని పెంపొందించును.

సమాజము యొక్క సంస్కృతి, అలవర్చుకొన్న భాష, మాట తీరు, ఆటలు,  పాటలు,  ఆహార అలవాట్లు, జీవనశైలి, ధరించే దుస్తులు, కళలు, కట్టుబాట్లు, సభ్యత, మర్యాద, నడవడికలు, ,

ఆచారవ్యవహారాలు, క్రమశిక్షణ, నీతినియమాలు జరుపుకునే పండగలచే సంక్రమించును. కనుక పండుగలు సంస్కృతిని తరతరాలుగా కాపాడుతాయి అనడంలో సందేహిచాల్సిన అవసరం లేదు . మనమందరం భారతదేశంలో పుట్టి పెరిగి ఉద్యోగరీత్యా విదేశాలలో జీవిస్తున్నాము. **భారతీయ సంస్కృతికి ప్రతిబింబాలుగా వెలుగొందేవి భారతీయ పండుగలు.** అందుకే తెలుగు సంస్కృతిని ముందుతరాలవారికి అందించడానికి తెలుగు వారి ముఖ్యమైన పండుగలు జరపడం TEAM ముఖ్యోద్దేశం.

ఈ జంటనగరాలలో రోజురోజుకూ తెలుగు వారి సంఖ్య పెరుగుతున్న తరుణంలో మిన్నసోట తెలుగు సంఘం ప్రాముఖ్యత పెరుగడంతో పాటు భాద్యత కూడ పెరిగింది . అందుకే మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడి ముందు తరాలవారికి అందేలా విలువైన ఆకర్షణీయమైన కార్యక్రమాలతో తెలుగు వారికి సేవ చేయడానికి ఈ సంఘ కార్యవర్గం ఎంతో కృషిచేస్తూ తెలుగు వారందరిని ఒకే వేదిక పైకి చేర్చడానికి కృషిచేస్తూనేవుంటుంది.

ప్రపంచంలో ఎన్నో జాతులున్నవి, ప్రతి జాతికీ ఒక సంస్కృతి ఉంటుంది, ఎవరికైనా వారి జాతి సంస్కృతి గొప్పది. అందుకే ప్రతివారూ తన జాతి సంస్కృతితో పాటు ఇతర జాతి సంస్కృతిని గౌరవించ వలసిన అవసరం ఎంతైనా ఉంది.

ముందు తరాలవారికి మన సంస్కృతి, సంప్రదాయాలను అందించడానికి దోహదపడే ముఖ్యమైన పండుగలు సంక్రాంతి, ఉగాది మరియు దీపావళి కనుక ప్రతీ సంవత్సరం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిచే సాంస్కృతిక కార్యక్రమాలను జోడించి నిర్వహించడం ఈ తెలుగ సంఘం విశిష్టత.




## మకర సంక్రాంతి (సంక్రాంతి సంబరాలు):

తెలుగు వారి పెద్ద పండుగలలో ఒకటిగా చెప్పుకొనే పండుగ సంక్రాంతి. సూర్యుడు మేషాది ద్వదశ రాశులందు క్రమంగా పూర్వరాశి నుంచి ఉతతరరాశిలోకి ప్రవేశించడం సంక్రాంతి. ఇది ముఖ్యంగా పంటచేతికొచ్చిన ఆనందంలో జరుపుకునే పండగ.

ఈ పండగకు మనమందరం గ్రామీణ ప్రాంతాలలోని తమ ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల కలయిక లో బాగా  పండుగ ప్రత్యేకతలైన గంగిరెద్దులు, హరిదాసులు, ఇంటి ముంగిట రంగుల ముగ్గులు, మామిడి తోరణాలు, చెరుకు గడలు, పిండివంటలు, సూర్యుడు కి నైవేద్యం చేసిన కొత్త బియ్యపు పొంగలి మొదలగు పండుగ ప్రక్రియలతో ఆనందిస్తము.  కాని మిన్నసోటాలో నివసించే మనందరికీ వీటన్నిటిని జరుపుకునే అవకాస లేదు కనుక, నిన్నసోట తెలుగు సంఘం తెలుగు వారందరిని ఒకే వేదిక పైకి చేర్చి మిన్నసోటాలో సంక్రాంతి సంబరాలు ప్రతి సంవత్సరం జరపడం మనందరికీ తెలిసిన విషయమే.

## <u>వనభోజనం (Summer Picnic):</u>

తెలుగు సంఘాన్ని పటిష్టం చేయడానికి, ఈ ప్రాంతంలో నివసించే తెలుగు వారిలో స్నేహసహృదయభావం పెంచడానికి, తెలుగు వారిని ఏకతాటిపైకి తీసుకురావడానికి, తెలుగు కుటుంభాల మధ్య సత్సంబందాలను పెంచడానికి, పాతపరిచాయలను గుర్తుచేసుకోవడానికి, కొత్త పరిచయాలు ఏర్పరుచుకోవడానికి, సామాజిక బంధాలను బలపరచడానికి,  సంస్కృతి మరియు సామరస్యాన్ని పెంపొందించడానికి TEAM ప్రతీ సంవత్సరం **వనభోజన కార్యక్రమాన్ని** జరుపుతూ




వస్తోంది. చిన్నలు, పెద్దలు మరియు అమెరికాకు విహారం కొరకు వచ్చిన తల్లిదండ్రులు కలిసి ఆటలు, క్రీడలు, పాటలు మరియు కమ్మని విందు భోజనం ఈ కార్యక్రమము ప్రత్యేకత.

## యువత విభాగం (Youth wing):

అంతేగాకుండ చిన్నారుల్లో యువజన విభాగం ఏర్పరచి వారిలో **స్వచ్ఛంద సేవాభావం** పెంపొందించే కార్యక్రమాలైన **FMSC (Feed My Starving Children)** లను ప్రతి సంవత్సరం చేపడుతుంది.

## తెలుగు భాష పోటీలు(Telugu Compitions):

మన మాతృ భాష ప్రోత్సాహక కార్యక్రమాల్లో భాగంగా బాలబాలికలకు **తెలుగు పోటీలు** నిర్వహించడంతో ఈ సంస్థ ప్రాముఖ్యత పెరిగింది.

## ఉగాది నూతన సంవత్సర వేడుకలు(Ugadi Celebrations):

ప్రపంచంలో ప్రతి వారు నూతన సంవత్సరాన్ని జరుపుకోవడం ఆనవాయితి, అదేవిధంగా తెలుగు వారు తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పండుగను ఘనంగా జరుపుకోవడం వారి సంస్కృతిలో భాగము. **TEAM** ఈ జంటనగరాలలో నివసించే ప్రజలకొరకు **ఉగాది** వేడుకలు జరుపడం విశేషం.

## Junior Tennis Tournament:

చిన్నారుల్లో క్రీడాంశాన్ని పెంపొందిచడానికి **JUNIOR TENNIS TOURNAMENT** ను TEAM కార్యక్రమాల్లో చేర్చి నిర్వహించడం చెప్పుకోదగ్గ విశేషం.




## Sand Volleyball Tournament:

ఆటలపోటీలు మనలో తక్షణ  ఆచరణాత్మక  మానసిక అనుకూల ప్రభావాలు పెంచడం, ఆత్మగౌరవం, పట్టుదల అలవరుచుకోవడం, సామాజిక సహకారం పెంపొందించుకోవడము, , వ్యక్తుల మధ్య నమ్మకం పెంపొందడం, సానుకూలత పెరుగడం  పెంపొందించును కనుక TEAM వీటిని ప్రోత్సహిస్తున్నది.

## భాలవినోదం వేడుకలు:

చిన్నారుల్లో కళలు పోషించడానికి **బాలవినోదం** కార్యక్రమాన్ని కూడా రూపుకల్పన చేయడం జరిగింది.

## దీపావళి వేడుకలు:

ఆనందోత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం  చేసే చైతన్య దీప్తుల శోభావళి. చీకటిని త్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా,  విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాళికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లువిరిసే  ఆబాల గోపాలం, దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు.

ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్నట్టుగా, మిన్నసోట తెలుగు సంఘం మన తెలుగు సంస్కృతిని  కాపాడి పెంపొందిచడానికి బృహత్కర  కార్యక్రమాలతో  మీ




ముందుకొస్తూ  మన సంస్కృతిని కాపాడి పెంపొందించడానికి చేసే ప్రయత్నమే ఈ దీపావళి వేడుకలు.

## స్వచ్ఛంద నిధుల సేకరణ:

అంతే కాకుండా ప్రతి సంవత్సరం స్వచ్ఛందంగా నిధులు సేకరించి జాతీయ విపత్తుకు గురియైన ప్రాంత ప్రజలకు విరాళాలు అందజేసే కార్యక్రమాలను ప్రోత్సహించి చేపడుతూ వస్తోంది.

ఈ సంస్థలో కొంత కాలంగా స్వచ్ఛందగా సేవ చేసిన పెద్దల సలహాలతో, కార్యకర్తల అనుభవాలతో సంస్థ యొక్క విధివిదానాలను, నియమనిబంధనలను వీటితో పాటు ఈ సంస్థ ఆచారవ్యవహారాలను క్రోడీకరించడం జరిగింది.

గత రెండు దశాబ్దాలుగా మిన్నసోటాలో తెలుగు వారిని ఒకే వేదికపైకి తీసుకురావడానికి నిర్విరామంగా కృషి చేస్తూనే వున్నది. ఈ సంఘం మనందరిది, ఈ సంఘాన్ని బలోపేతం చేసే బాద్యత మనందరిది .కావున మిన్నసోటాలో ఉన్న ప్రతి తెలుగు వారు ఈ సంఘంలో చేరి ఈ సంఘానికి అండగ నిలబడి తలో చేయూ వేసి ముందు తరాలవారికి మంచి తెలుగు సామాజిక వేదికను అందిద్దాం.

----- జై తెలుగు తల్లి ------

**Document Information**

| | | |
|---|---|---|
| Author | **Laxman Sunkam**<br>**TEAM President - 2015** | **01/26/2017** |
| Document reviewed with | **Lingaraju Rebbapragada**<br>**General Secretary - 2017** | **01/28/2017** |
| Approved by TEAM Board – Jan/2017 | | |